RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 384 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం , 14- జూన్ 2024

## జీ7 శిఖరాగ్ర సమావేశానికి బయలుదేరిన నరేంద్ర మోదీ



వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ-7 సదస్సులో పాల్గొనేందుకు గురువారం ఇటలీ వెళ్లారు. ప్రధాని మోదీ జీ-7 సమావేశాల్లో ఐదవ సారి పాల్గొంటున్నా. సదస్సులో అత్యంత సీనియర్ నాయకులలో ఒకరిగా నిలిచారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షులు జో బైడన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోను ప్రధాని మోదీ మర్యాదపూర్వకంగా కలుసుకునే అవకాశం ఉన్నప్పటికీ, వారితో ఎలాంటి ద్వైపాక్షిక సమావేశం జరుగుతుందన్న దానిపై క్లారిటీ లేదు. జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రతినిధి బృందంతో కలిసి ఢిల్లీ నుంచి విమానంలో ఇటలీ బయలుదేరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి, వరుసగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని చేస్తున్న తొలి విదేశీ పర్యటన ఇది. ఇటలీకి బయలుదేరే ముందు ప్రధాని మోదీ మాట్లాడుతూ, %+%7 ఔట్‌రీచ్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా క్లిష్టమైన అంశాలపై చర్చించడానికి ఒక అవకాశం అని అన్నారు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎనర్జీ, ఆఫ్రికా, మెడిటరేనియన్ అంశాలపై జీ-7 సదస్సులో చర్చలు జరుగుతాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.

## జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ మూడవసారి నియామకం



న్యూఢిల్లీ: అజిత్ దోవల్ మళ్లీ జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. మూడవసారి ఆయన ఆ పదవిని చేపట్టనున్నారు. ఇక ప్రధాన మంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా డాక్టర్ పీకే మిశ్రాను నియమించారు. ఈనెల 10వ తేదీ నుంచి ఆ నియామకం అమలులోకి రానున్నట్లు అపాయింట్స్ కమిటీ తెలిపింది. పదవీకాలం సమయంలో పీకే మిశ్రాకు క్యాబినెట్ మంత్రి హోదా ర్యాంక్ ఇవ్వనున్నారు. ప్రధాని మోదీకి సలహాదారులుగా అమిత్ ఖేర్, తరుణ్ కపూర్‌లను నియమించారు. రెండేళ్ల కాలపరిమితి కోసం ఆ ఇద్దర్నీ నియమించారు.

## రాగల 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు..!




హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా నైరుతి ర-ుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో మరో మూడురోజులు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 5న మహబూబ్‌నగర్ నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన రుతుపవనాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాయని వెల్లడించింది.రాగల 24 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మో-స్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్, వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసినట్లు తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గురువారం, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శుక్రవారం వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు సచివాలయంలో గురువారం సాయంత్రం 4.41 గంటలకు బాధ్యతలు చేపట్టారు. సెక్రటేరియట్‌లోని మొదటి బ్లాక్ ఛాంబర్‌లో కుల దైవమైన వేంకటేశ్వరస్వామికి పూజలు చేశా-ారు. అనంతరం బాధ్యతలు చేపట్టారు. చంద్రబాబు సతీమణి భువ-నేశ్వరి, మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, బోండ ఉమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్ట్‌రద్దుపై రెండో సంతకం, పెన్షన్లురూ. 4 వేలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై మూడో సంతకం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ పై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్‌పై ఐదో సంతకం చేశారు. గురువారం తిరుమలలో వేంకటేశ్వర-స్వామిని, విజయవాడలో ఇంద్రకీలాద్రి దుర్గదేవిని కుటుంబ సమే-ంతంగా దర్శించుకున్నారు. అనంతరం అమరావతి మీదుగా సెక్రటేరియట్‌కు బయలు దేరిన చంద్రబాబుకు అమరావతి రాజధాని రైతులు అడుగడుగునా పూలు చల్లుతూ స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. సెక్రటేరియట్‌కు చేరుకున్న చంద్రబాబుకు ఏపీ చీఫ్ సెక్రటరి నీరబ్ కుమార్ స్వాగతం పలికారు.

## ఏపీలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ.. నోటిఫికేషన్ జారీ




ఏపీలో మెగా డీఎస్సీకి సీఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం టీచర్ పోస్టుల భర్తీ ఫైల్‌పై తొలి సంతకం చేశారు. 16,347 పోస్టుల భర్తీకి అనుమతినిచ్చారు. ఈ నేపథ్యంలో 6100 పోస్టుల భర్తీకి గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవరిస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ ఏడాది మొదట్లో వైసీపీ ప్రభుత్వం 6,100 టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 2280 ఎస్జీటీ, 2299 స్కూల్ అసిస్టెంట్ 1264 టీజీటీ, 215 పీజీటీ, 42 ప్రిన్సిపల్ పోస్టులు ఉన్నాయి. అయితే గతంలో ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం సవరించింది. ఎన్నికల హామీల మేరకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని విడుదల చేసింది. ఇందులో ఎస్జీటీ 6,371బీ పీఈటీ 132బీ స్కూల్ అసిస్టెంట్ 7,725బీ టీజీటీ 1,781బీ పీజీటీ 286బీ ప్రిన్సిపల్ 52 పోస్టులు ఉన్నాయి.



# ప్రొడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభం





**–ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఏ.ఎస్.రావు నగర్, జూన్ 13( వాస్తవ తెలంగాణ ): ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో నూతనంగా నిలుకొలిపిన ప్రొడిగిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ను ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు , సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థి మొదటి దశలు ఈ ప్రీ స్కూల్స్ ఉపయోగపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాహాగీర్ పాషా , రాష్ట్ర నాయకులు బన్నాల



ప్రవీణ్ ముదిరాజ్ ,మహేష్ గౌడ్, బేతాళ బాల రాజు ,స్కూల్ యాజమాన్యం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని మాస్టర్ మైండ్ స్కూల్ ను మరోసారి సీజ్ విద్యాశాఖ అధికారులు





**– సీల్ తొలగించిన స్కూల్ యాజమాన్యంపై చర్యలేవి...?**

ఉప్పల్, జూన్ 13( వాస్తవ తెలంగాణ ):మండల విద్యాధికారి ఆదేశాల మేరకు ఉప్పల్ విజయపురి కాలనీ మాస్టర్ మైండ్ స్కూల్ ను గురువారం మళ్లీ( రెండవసారి) సీల్ వేయడం జరిగింది. మండల విద్యాధికారి ఆదేశాల మేరకు సిఆర్ పి స్వప్న సీల్ వేయడం జరిగింది. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పాఠశాల యాజమాన్యాలకు వత్తాసు పలకడం వల్ల ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు ఆడింది ఆటగా పాడింది పాటగా కొనసాగుతోంది. ఈనెల 10వ తేదీన ఉప్పల్ విజయపురి కాలనీలో అనుమతి లేకుండా నెలకొల్పిన మాస్టర్ మైండ్ స్కూల్ ను మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడంతో మండల విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు సి ఆర్ పి స్కూల్ సీజ్ చేయడం జరిగింది . అయితే మాస్టర్ మైండ్ స్కూల్ పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ ఆదేశాలను బేఖాతరు చేస్తూ స్కూల్ యాజమాన్యం సీల్ తొలగించి తమ పనిని కానిచ్చారు. దీంతో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేందర్ మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడంతో ఎట్టకేలకు విద్యాశాఖ అధికారులు స్పందించి తిరిగి అదే పాఠశాలకు సీజ్ చేశారు. ఫీల్ తొలగించిన పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండల ఎంఈఓ గూడల శశిధర్ ను నిఘా న్యూస్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎంఈఓగా శశిధర్ ఏడు మండలాలకు ఇన్చార్జి ఎంఈఓ కొనసాగడం ప్రైవేటు పాఠశాలలపై ఆజమాయిసి కొరవడింది. ప్రైవేటు పాఠశాలల ఆగడాలపై ఎంఈఓ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అనుమతి పొందిన బబ్లు స్కూల్ పక్కనే మాస్టర్ మైండ్ స్కూల్ నెలకొల్పడం విద్యాశాఖ అధికారుల అవినీతికి దర్పణం పడుతుంది.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటా





**మీకు అండగా ఉండి మీ సమస్యలు తీరుస్తా**
**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, జూన్ 13 ( వాస్తవ తెలంగాణ ): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తన నివాసానికి ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా, రామంతపూర్, కుషాయిగూడ, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ తదితర డివిజన్లకు చెందిన బస్తీ వాసులు, అసోసియేషన్ ల తమ సమస్యలను తెలియజేసి వినతి పత్రాలను అందజేశారు. సమస్యలు తెలుసుకున్న పరమేశ్వర్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వారికి అండగా ఉంటూ నిరంతరం వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని వెల్లడించారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా



సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





చిలుకా నగర్, జూన్ 13 ( వాస్తవ తెలంగాణ ):వచ్చే బక్రీద్ పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ మైనారిటీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు, మైనారిటీ కబరస్థాన్ అధ్యక్షులు అబ్బు బాయ్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. నమాజ్ కొరకై లైట్స్, స్మశాన వాటిక, పరిసర ప్రాంతం శుభ్రపరిచే విధంగా చూడాలని కోరారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే జిహెచ్ఎంసి ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా చిల్కానగర్ డివిజన్ మైనారిటీ కబ్రస్థాన్ లో బక్రీద్ పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, మైనారిటీ నాయకులు మహమూద్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు జిల్లా కేంద్రాల్లో బ్లడ్ డొనేషన్ క్యాంపులు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రేపు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈ మేరకు బ్లడ్ బ్యాంకులకు నిర్వహణ బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఉన్న బ్లడ్ బ్యాంక్ లకు రత్తనిలో పెంచుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రతి ఒక జిల్లాలో బ్లడ్ బ్యాంక్ కేంద్రం తప్పనిసరిగా ఉండాలని అన్ని రకాల బ్లడ్లు ఉండాలని ఆయన తెలిపారు. అత్యవసర నిమిత్తం పల్లె ప్రాంతాల నుంచి వచ్చిన వారికి జిల్లాలలో కేంద్ర ఆరోగ్య వైద్యశాలలో కంపల్సరీ ఉండాలని తెలిపారు.



# కార్పొరేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ పాఠశాలలే బేష్: కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతపూర్, జూలై 13( వాస్తవ తెలంగాణ ): రామంతపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, ప్రగతి నగర్ లోని ప్రైమరీ స్కూల్ లలో గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రధానోపాధ్యాయులు లత తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్య సంబంధిత కోర్సులో డిగ్రీ పీజీ పూర్తి చేసిన నిష్టాతులైన అనుభవం గల ఉపాధ్యాయు లు బోధిస్తారని అదే ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత లేని ఉపాధ్యాయులతో బోధిస్తూ వేలకు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా రాన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన సంఘం శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



ఖమ్మం వాస్తవ తెలంగాణ: నిరంతరం గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 20,21న వైరాలో జరుగుతున్నాయని శిక్షణ తరగతులకు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి దాదాపు 150 మంది కార్యకర్తలు, ప్రతినిధులుగా హాజరవుతున్నట్లు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. గురువారం వైరా పట్టణం బోడేపూడి భవన్ లో గిరిజన సంఘం సమావేశం లో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయడానికి కార్యకర్తలకు రాజకీయ తర్ఫీదు ఇచ్చి గిరిజలకు సేవా కార్యక్రమాలతో పాటు ,హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం చేయటానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అనేక జిల్లాలో వివిధ ప్రాంతాల్లో గిరిజనుల సమస్యల ఇప్పటికే గిరిజన సంఘం సర్వేలు చేసే సంవత్సరం గుర్తించిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తుంది అని తెలిపారు. శిక్షణ తరగతులు విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం జిల్లా, మండల నాయకులు భూక్యా కృష్ణ నాయక్ ,భానోతు హరిచంద్, కృష్ణ కాంత్ ,రాములు, రమేష్ సుధాకర్ ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





మౌలాలి, జూన్ 13( వాస్తవ తెలంగాణ ): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, స్థానిక సమస్యల నిమిత్తం అధికారులతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ గురువారం పర్యటించారు. కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి, జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ ముందు ముందు కూడా నా నుంచి పూర్తి సహకారం ఉంటుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ మేనేజర్ వేణుగోపాల్, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృష్ణ, సత్యనారాయణ,



నారాయణ, శంకర్ రావు, నాగిని, కృష్ణమోహన్, శశికళ మరియు కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు సాయి కుమార్, కర్నాకర్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఈవో శ్రీ శివ రుద్రప్ప కుటుంబ సభ్యులు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్సం :గారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు ఏడు గురువారాలు ఆదివారాలు మహోత్సవం సందర్భంగా ఈ ఐదోవ గురువారం కావడంతో గురువారం ఈవో శ్రీ శివ రుద్రప్ప కుటుంబ సమేతంగా కలిసి శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, నాగేష్ స్వామి, సిద్దు స్వామి అమ్మవారి నైవేద్యం సమర్పించారు.తదుపరి నియమితులైన ఈవో శ్రీ శివ రుద్రప్ప వారికి ఆలయ అర్చకులు శాలువాతో సన్మానించారు.అనంతరం ఈవో శ్రీ శివ రుద్రప్ప మాట్లాడుతూ . ఆలయ ప్రగాఢ లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే నాకు తెలపాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, నాగేష్ స్వామి, సిద్దు స్వామి,ఆలయ సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల భారం తగ్గించాలి విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు**




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా: సదాశివపేట పట్టణంలోఎంఈఓ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశిపేట పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి జీవో నెంబర్ 1 జీవో నెంబర్ 42 జీవో నెంబర్ 90 ప్రకారము ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా ఫీజులను పెంచుతూ ఫీజుల భారాన్ని తల్లిదండ్రుల పైన మోపడం సమంజసం కాదని అన్నారు వెంటనే పై జీవోలను ప్రైవేటు పాఠశాలల్లో అమలు జరిగే విధంగా విద్యాధికారులను డిమాండ్ చేస్తున్నాం ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకున్నా దర్జాగా అడ్మిషన్లు కొనసాగిస్తూ నడిపిస్తున్న పాఠశాలల పైన విద్యార్థి కార్లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నాం అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో బలవంతంగా బుక్కులు డ్రెస్సులు నోట్ బుక్స్ షూ లు బలవంతంగా కొనాలని తల్లిదండ్లను వేధిస్తున్న పాఠశాలల యజమానుల పైన చట్టపరంగా చర్యలు తీసుకొని ఆయా పాఠశాలల గుర్తింపు లను రద్దు చేయాలని విద్యాధికారులను కోరుతున్నాం విద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ యువజన సంఘం నుంచి కోరుతున్నాం లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు యూసుఫ్ ప్రశాంత్ రవి తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించుకోవాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓజో పద్మారావు రానికి సమస్యలపై వినపత్రం సమర్పించారు జిల్లా కోశాధికారి సాయిలు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు అన్ని రకాలుగా పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలు కార్యదర్శి యాదగిరి ఆశ వర్కర్లు యూనియన్ లీడర్లు పాల్గొన్నారు భారీ ఎత్తున మళ్లీ ధర్నా చేస్తామని తెలియజేశారు.

# ప్రజావాణి క్రియాధులు వెంటనే పరిష్కరించాలి కలెక్టర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వల్ల క్రాంతి ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజావాణి ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు ప్రజలకు జవాబు దారిగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలు గవర్నమెంట్ అధికారులపై పెట్టుకున్నటువంటి ఆశలను మనము తప్పకుండా నెరవేర్చాలని లేనిచో ప్రజలకు విశ్వాసం కోల్పోతుందని ఆమె తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు డి ఈ ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సంగారెడ్డి మండల్ పసల్వాదిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి ఊర్లో ఉన్నటువంటి ఐదు సంవత్సరాలు మించిన విద్యార్థులను అందర్నీ గవర్నమెంట్ పాఠశాలలో వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ రియల్ అధికారి వెంకటేశం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "సెక్యూరిటీ గార్డ్ కార్మికునికి రావలసిన వేత్తనం ఇప్పించిన"




**-బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : నియోజకవర్గంలోని "బాలనగర్ ఇండస్ట్రీ పరిధిలోని సింగ్ సెక్యూరిటీ కాంటాక్ట్" కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా... నంధ్ లాలారం, సెక్యూరిటీ కార్మికుడు.నంధ్ లాల రామ్ కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. సెక్యూరిటీ గార్డ్ లాలారం కు రావలసిన గత జనవరి నెల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా సింగ్ సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ గార్డ్ ను బెదిరించి పంపించేవాడు ఆ సెక్యూరిటీ కార్మికునీకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని,బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ గార్డ్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సింగ్ సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి జనవరి నెల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ గార్డ్ నంధ్ లాల రామ్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... నంధ్ లాల రామ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు..

# నామినేటెడ్ పదవులు మాలలకు కేటాయించి న్యాయం చేయాలి

దళిత బంద్ 12లక్షలు పెంచి పునరుద్దరణ చేయాలి మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం వరంగల్ జిల్లా శంబుని పేట సంఘం కార్యాలయం లో జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చెసెటప్పుడు మాలలకు కేటాయించి న్యాయం చేయాలనీ కోరారు 37 కార్పొరేషన్ చైర్మన్ లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటి కూడ మాలలకు కేటాహించ లేదని అన్నారు మాలలు మాలసంఘాలు కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశామన్నారు మాదిగ సంఘాలు మంద క్రిష్ణ మాదిగ బీజేపీ కోసం పనిచేయడం జరిగింది అన్నారు త్వరలో మాలమహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రాలు ఇస్తా మన్నారు దళిత బంద్ ను 12 లక్షలకు పెంచి పునరుద్దరణ చేయాలన్నారు



గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా న్యాయ బద్దంగా చేయాలన్నారు ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి మాదాసు మహేందర్ సీనియర్ నాయకులు ఉసిల్ల కుమార్ బన్న కృష్ణ రమేష్ రెడ్డిమాళ్ళ సమ్మయ్య హరీష్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఉభ చెరువు మినీ ట్యాంక్ బండ్కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసుకున్న వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా :సదాశివపేట మండల%శీ% మినీ ట్యాంక్ బండ్ ఉభ చెరువు ను రక్షించాలి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అధికారులు కుమ్మకు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ గారికి సిపిఎం వినతి సదాశివపేట పట్టణంలోని ఉభ చెరువు మినీ ట్యాంక్ బండ్ కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసిన వెంచర్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని, ఉభ చెరువు మినీ ట్యాంక్ బండ్ ను రక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ గారికి సిపిఎం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ఉభ చెరువు 99 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నదని, చెరువు పట్టణానికి అనుకొని ఉండడంతో పట్టణ ప్రజలకు అల్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు సదుద్దేశంతో పట్టణ సుందరీకరణలో భాగంగా 5 కోట్ల నిధులు ఖర్చుపెట్టి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మించారాని అన్నారు ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ చేస్తూంటారు.. అల్లాహతకరమైన వాతావరణం కోసం ప్రజల సాయంత్రం పూట మినీ ట్యాంక్ బండ్ పైకి వచ్చి స్వేద తీరుతున్నారు. పట్టణ ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడే ఉభ చెరువును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమార్కులు ధ్వంసం చేశారన్నారు చెరువు పక్కనే ఉన్న ప్లాట్ల వెంచర్ కు అసలు రోడ్డు లేదు. కానీ ప్రభుత్వ అధికారులు వెంచర్ కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టొద్దని అటువంటి వెంచర్లకు అనుమతులు ఇవ్వొద్దని నిబంధనలు ఉన్నా అవేవీ పట్టించుకోకుండా అక్రమంగా వెంచర్లు వేస్తున్నారు. వెంచర్ల యజమాను అధికారులు కొమ్మక్కై ఇస్తారాజంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చెరువు కట్టను ధ్వంసం చేయడంతో చెరువులో నీళ్ల లేకుండా పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఆయకట్ట రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలకు, ఆయకట్టు రైతులకు నష్టం జరుగుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ప్రదేశం దురాక్రమణ గురికాకుండా చూడాలని బంగారు మైసమ్మ గుడి ధ్వంసం చేసిన వెంచర్ యాజమాన్యం పై కఠిన చర్యలు చేపట్టాలని, వెంచర్ కు అక్రమంగా అనుమతులు ఇచ్చి వత్తాసు పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని,ఉభ చెరువు కట్టను కాపాడాలని, అప్రోచ్ రోడ్డు లేనందున ఈ సంజీవని లేక్ సిటి వెంచర్ అనుమతులు ను రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏ ఏరియా కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# యూనియన్ ఎన్నికలలో సిఐటి యు ను గెలిపించండి

సంగారెడ్డి పెప్సీ పరిశ్రమల జరిగే యూనియన్ ఎన్నికల్లో సిఐటియును గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు సంగారెడ్డి పట్టణంలోని పరిశ్రమ వద్ద గురువారం సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన సదుపాయాలు కావాలంటే 15వ తేదీన జరిగే యూనియన్ ఎన్నికల్లో సిఐటియు ఓటు వేయాలని కోరారు సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ జిల్లా అధ్యక్షులు మల్లేశం కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు. కార్మికులకు అండగా ఉండే పార్టీ కామ్రేడ్ సిఐటియు అని చుక్కారాములు తెలిపారు. ప్రతి పరిశ్రమలలో సిఐటియు గెలవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు గెలిచిన ఫ్యాక్టరీలలో అన్ని విధాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని కార్మికులకు అనుకూలంగా వేతన ఒప్పందం జరుగుతుందని ఆయన తెలిపారు.




# శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక నక్షత్ర హారతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : నారాయణఖేడ్ నియోజకవర్గం లో మన ఊరు మండలం పరిధిలో ఉన్నటువంటి బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ అమ్మవారికి ఐదవ గురువారం ఉదయం ఆలయం ప్రధాన అర్చకులు నాగ స్వామి, ఆలయ అర్చకులు సిద్దు స్వామి అమ్మవారికి ప్రత్యేక అభిషేకంతో పట్టు వస్త్రాలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అలాగే సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి వచ్చే ప్రజలకు అమ్మవారి మొక్కులు తీర్చుకొనుటకు సహకరించారు. ప్రతి గురువారం బీద మండలాల నుంచి కర్ణాటక మహారాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఆలయ అర్చకులు అభిషేకాలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు అలాంటప్పుడు వచ్చిన ప్రజలు అమ్మవారి మొక్కలు తీర్చుకొని సాయంత్రం నిద్ర చేసి వెళ్లిపోతుంటారు.

# సదాశివపేట ఉభ చెరువును కాపాడండి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఉభ చెరువు వద్ద చెరువును కట్టను తొలగించి ప్రైవేట్ వ్యక్తులు వెంచర్ చేస్తున్నారని దీంతో చెరువు కట్ట తెగి కాలనీ మునిగిపోయే ప్రమాదం ఉందని చెరువు ఉనికికె విగాథం కలిగే అవకాశం ఉందని టీజేఏసీ చైర్మన్ కొత్తగుళ్ల సత్తయ్య డిమాండ్ చేశారు స్థానికి ప్రవీణ్ అధికారులకు ఫిర్యాదు చేశారు కొత్త గల్ల సత్తయ్య

# తూప్రాన్ అభివృద్ధికి కృషి చేస్తా: మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు తూప్రాన్లో మున్సిపల్ నిధులతో ట్రాక్టర్ ట్రాలీ వాటర్ ట్యాంకర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు ప్రత్యేక నిధులతో తూప్రాన్ తూప్రిల్చుడానికి కృషి చేస్తానని అన్నారు మున్సిపల్ చైర్మన్ మా మీద జ్యోతి కృష్ణ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు మున్సిపల్ లో ప్రతి వార్డులో చిన్న చిన్న సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు చిన్నచిన్న మరమ్మతులు రోడ్లు పరిసరాలు పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు వినాయక్ నగర్ లో ఏర్పాటుచేసిన హైమాక్స్లైట్లను నర్సారెడ్డి చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి వైస్ చైర్మన్ నంద్యాలశ్రీనివాస్ వార్డ్ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ బాణాపురం రాజు శ్రీశైలం గౌడ్ నారాయణ గుప్త భగవాన్ రెడ్డి రవీందర్ రెడ్డి నర్సోజి కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశ్వరరాజ్ నాగరాజు గౌడ్ ఉమర్ దామోదర్ రెడ్డి హజార్ నాగులు నరసింహులు అనిల్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మిద్దెల జితేందర్




**కాంగ్రెస్ పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్**

ఎల్బీనగర్ జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ సయ్యద్ ఇస్మాయిల్ కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ ను బలోపేతం చేసేందుకు పాటుపడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి: సయ్యద్ ఇస్మాయిల్ కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు

# నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి




రంగారెడ్డి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్ జూన్ 13వాస్తవ తెలంగాణ న్యూస్:ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనకు విదితమే,ఈ సందర్భంగా నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల దృశ్య ఆ పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా పార్టీ ఆఫీసు లో జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ ,విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం , నేషనల్ టెస్టింగ్ ఏజెన్సి కారణం అని ,విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్,అమీర్,దీక్షిత్, నందకిశోర్,రోహిత్,సాయి చైతన్య, మనిదీప్,తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండల దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందజేసిన శివ శంకర్ రావు



సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ ప్రతినిది : సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్లాట్ బుక్ చేయించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సదరం క్యాంపుకు తీసుకెళ్లిన వారిలో ఈరోజు సిరిపురం గ్రామానికి చెందిన సంగన్న గారి వీర గౌడ్ కు వికలాంగుల ధ్రువపత్రాలను సంగారెడ్డి జిల్లా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్ రావు అందజేశారు. ఏప్రిల్ నెలలో హత్నూర మండలంలో చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు 12 మందికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.అందులో వివిధ గ్రామాలకు చెందిన 8 మందికి ఈరోజు ఇవ్వడం జరిగిందని అన్నారు. ధృవపత్రాలు పొందిన వారికి పెన్షన్ రావడం వల్ల వారికి ప్రతి నెల నెల మందుల ఖర్చులకోసం ఎవ్వరి పైన ఆధారపడకుండా వారే తెచ్చుకునే సౌలభ్యం లభించిందన్నారు. దివ్యాంగులకు సేవ చేయడం జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.వారు ఇచ్చే దీవెనలు, ఆశీస్సులు మరింత రెట్టింపుతో ముందుకు సాగడానికి ఉపయోగపడుతుందని. సిరిపురం మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాన్ని చూడలేక శివశంకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు దగ్గరుండి సర్టిఫికెట్ ఇప్పించారన్నారు. శివ శంకర్ రావు కు వ్యాంగుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మూర్ లో పలు పాల దుకాణాలపై తనిఖీలు

**-తనిఖీల్లో పట్టుబడిన ప్లాస్టిక్ ను సీజ్ చేసి, జరిమానాలను విధించిన**
**-పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి**

ఆర్మూర్ జూన్13 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : కాలుష్య నియంత్రణ మండలి మరియు సిడిఎంఏ సూచనలను అనుసరించి, చైర్పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ ఇచ్చిన ఆదేశానుసారం గురువారము రోజున ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ మరియు మామిడిపల్లి ఏరియాలోని పలు పాల దుకాణాలపై పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పై తనిఖీలు నిర్వహించడం జరిగింది తనిఖీల్లో పట్టుబడిన ప్లాస్టిక్ ను సీజ్ చేసి 7,000 రూ-పాయలు జరిమానాలు విధించడం జరిగింది అలాగే దుకాణాలకు వచ్చే కస్టమర్లకు స్టీల్ డబ్బాలు తీసుకొని రావాలని సూచించడం జరిగింది దుకాణ యజమానులకు కస్టమర్లు స్టీల్ డబ్బాలు తెచ్చుకోవాలని బోర్డు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ తనిఖీలలో వార్డ్ ఆఫీసర్ నరసయ్య మరియు మున్సిపల్ సిబ్బంది వెంకటేష్ అక్షయ్, రవి, ప్రశాంత్, నరేష్, సంతోష్ తదితరులు

# ఘనంగా బీ అర్ ఎస్ యూ వనయకుడు మధు జన్మదిన వేడుకలు




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, జూన్ 14 వాస్తవ తెలంగాణ ప్రతినిది : జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కొణింటి. మాణిక్ రావు ఆధ్వర్యంలో కు ఫుల మాల శాలువాతో ఘనంగా సత్కారించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మదుకు తినపిస్తూ.. పలువురు నాయకులు,ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మాజీ సర్పంచ్ లు రవి కిరణ్,చంద్రు,ఎస్సి సెల్ టౌన్ ప్రెసిడెంట్ శివప్ప,లక్ష్మి కాంత్,విజయ్ రాథోడ్, ఖీరు రాథోడ్, మనోజ్ తదితరులు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు అల్జపూర్ శ్రీనివాస్



ఆర్మూర్ జూన్ 13(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మూడోసారి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అల్జపూర్ శ్రీనివాస్ ఢిల్లీ వెళ్లి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా నియమితులైన సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరంపేట్ మండలంలోని విరోజి పల్లి తండా మరియు శంకరంపేట్ పట్టణంలో నిర్వహించిన బడి బాటలి కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు మెదక్ కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి మొదలుపెట్టారు.అనంతరం కలెక్టర్ మరియు ఎమ్మెల్యే మొక్క నాటారు.కార్యక్రమంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్ లను కలెక్టర్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందజేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ..... ఉపాధ్యాయులు పిల్లల పై ప్రత్యక దృష్టి సారించాలని ,వాళ్ళ భవిషత్తుకు పునాది మీ నుండే మొదలు అని అన్నారు.తల్లితండ్రులు కూడా పిల్లల్ని బడి కి క్రమం తప్పకుండా పంపే విధంగా చూడాలని కోరారు .ప్రభుత్వం కూడా విద్య పై ప్రత్యక దృష్టి పెట్టిందని అన్నారు .. అనంతరం కలెక్టర్ మరియు ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పిల్లలతో కూర్చొని భోజనం చేశా-రు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ఈ,డి ఈ ఓ ,ఎమ్ ఈ ఓ, ప్రధానోపాధ్యాలు మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ నారాయణ్ గౌడ్ , శంకరం పెట్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ ,సంగమేశ్వర్ సెట్ ,ఈ మధుసూదన్ , పెరుమాళ్ గౌడ్ , ఎంపీటీసీ రాజు , మాజీ ఎంపీటీసీ సాయి టెడ్డి , %=చీ% సంతోష్ కుమార్ ,ఎంపీటీసీ సుభాష్ గౌడ్ , మాజీ ఎంపీపీ రాజు యాదవ్ , మాజీ సర్పంచులు అంజి రెడ్డి , ఉత్నూర్ సాయిలు , ప్రతాప్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ వీర గౌడ్ , లక్ష్మయ్య , నారాయణ , నిజం సెట్ రాజు సెట్ , శివైపల్లి మాజీ సర్పంచ్ నరేష్ , పోచయ్య , వెంకట్ నారాయణ ,ఉపాధ్యాయులు మరియు తదితరులు పా-

# విద్యుత్ అధికారులతో సమీక్షలో పాల్గొన్న ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలానికి చెందిన విద్యుత్ అధికారులతో సమీక్షలో సంగారెడ్డి జిల్లా డీ.ఈ మరియు ఏ.డి కలిసి నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ...మండలంలో విద్యుత్ సరఫరా మరియు అంతరాయల పై అధికారులను అడిగి కనుకున్నారు .. ప్రజలకి , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అన్నారు. అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేలా చూస్తానని తెలియచేసారు , విద్యుత్ శాఖ సిబ్బంది సమయానికి స్పందించాలని , ఇక మీదట సమస్యలు రాకుండా చూడాలని అన్నారు ..పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇకపై ఎలాంటి కంప్లైంట్ వచ్చిన సహించేది

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటాన్ని గీసిన



**ఖేఢ్ ప్రాంతానికి చెందిన మూగ చెవిటి కళాకారులు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గపూర్ మండలం పరిధిలో కడపల్ గ్రామానికి చెందిన మూగ చెవిటి కళాకారులు నాగరాజు,ఆగమప్ప అనే స్నేహితులు గీసి తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గురువారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి స్వగృహంలో జహీరాబాద్ ఎంపీ సభ్యులు సురేష్ షెట్కార్, మరియు పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ తో మర్యాదపూర్వకంగా కలిసి చిత్రపటాన్ని అందజేశారు.

# మధుయాష్కి గౌడ్ తో సమావేశమైన షబ్బీర్ అలీ



ఎల్బీనగర్, జూన్ 13, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గురువారం ఆయన నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య కొన్ని విషయాలు చర్చకు వచ్చాయి. తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించారు.

## మహాత్మా బసవేశ్వర్ జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 13 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ గురువారం హైదరాబాద్ లోని జరిగిన అఖిల భారత మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున ఫంక్షన్ హాల్ హైదర్ గూడా లో శ్రీ అది జగద్గురు పంచాచర్య యుగమహోత్సవం, మహాత్మా బసవేశ్వర్ జయంతి మహోత్సవం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాశీ జగద్గురు, కేదారనాథ్ జగద్గురు, ఉజ్జయిని జగద్గురు, శ్రీశైలం జగద్గురు, బిచ్కుంద అప్ప గార్ల ఆధ్వర్యంలో లో నూతన గా జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ ఎన్నికైన నందున వారిని మహిళా సమాఖ్య మండలి

## ఎంవిఐ వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్, మామిడిపల్లి చౌరస్తాలలో వాహనాల తనిఖీలు



ఆర్మూర్ జూన్ 13 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :ఆర్మూర్ మున్సిపల్ పరిధి మామిడిపల్లి చౌరస్తాలో కంబైన్డ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఎం వి ఐ వివేకానంద్ రెడ్డి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పట్టుబడ్డ మైనర్లకు జరిమానాలు విధించారు. ఎం వి ఐ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగంగా వాహనాలను నడపడం చిన్నపిల్లలకు వెహికల్స్ ఇవ్వడం తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది

## కూరగాయల ధరలకు రెక్కలు.. మళ్లీ మోత మోగుతున్న టమాటా, ఉల్లి ధరలు..!

హైదరాబాద్ : కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. అరకొర సంపాదనతో బతుకు బండి లాగుతున్న సామాన్యులు కూరగాయలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్ నగరంలో టమాటా, ఉల్లి ధరలు మళ్లీ ఆకాశాన్నంటాయి. వంటకు ప్రధానమైన టమాటా, ఉల్లి ధరలు పెరగడంతో.. గృహిణులు ఆందోళనకు గురవుతున్నారు. గత నాలుగైదు రోజుల నుంచి ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. టమాటా ఉన్నట్టుండి నిన్నటి నుంచి భారీ ధర పలుకుతోంది.నాణ్యమైన మొదటి రకం టమాటా కిలో రూ. 80 నుంచి రూ. 90 పలుకుతోంది. సెకండ్ క్వాలిటీ టమాటా కిలో ధర రూ. 60 నుంచి 70 ఉంది. ఇక హోల్ సేల్ మార్కెట్లలో రూ. 120కి మూడు కిలోల టమామా విక్రయిస్తున్నారు. ఇక కేజీ ఉల్లిపాయ ధర రూ. 50పైనే పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో రూ. 60కి విక్రయిస్తున్నారు. టమాటా, ఉల్లిపాయ ధరలు పెరగడంతో



సామాన్యులు కూరగాయలు కొనాలంటేనే భయపడిపోతున్నారు.

## 40 శాతం ప్రజలు మనవైపే.. ప్రలోభాలకు లొంగొద్దు.. కేసులు పెట్టినా భయపడొద్దు: జగన్ కీలక వ్యాఖ్యలు



శాసనసభలో నోరు కట్టడి చేసే అవకాశం ఉంది%౯% శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు ఆపార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ఎ-ోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం.. అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు.ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు.ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది.

# కేంద్ర మంత్రులను కలిసిన బీజేపీ

## మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి





ఆర్మూర్ జూన్ 13 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పెద్దోళ్ల గంగారెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రులుగా నియమితులైన సికింద్రాబాద్ ఎంపీ గంగాపురం కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రులను కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో గంధమహోత్సవం



గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు: పట్టణంలోని దర్గా వీధి నందు వెలసి ఉన్న హజరత్ సయ్యద్ హోషిం హుసైని జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గా నందు బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో భక్తుల మధ్య గంధమహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది ముందుగా గంధాన్ని దర్గా కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఇంటి నుండి వారి కుమారుడు రమీజ్ ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చి మత గురువులు మగ్దూమ్ అలీ షా చిష్టి వుల్ ఖాదర్,ఖమర్ అలీ షా ఛిష్టి, ఖాజా పీర్ దర్గా పీఠాధిపతి హుసైని సాహెబ్ చిష్టి, సయ్యద్ ఆరిఫ్ ఖాదరి మదారి, దిల్ దార్ అలీ షా బాసిత్,ఖాదర్ హుసేన్ ఖాదరి, గౌసే మస్తాన్ ఖాదరి,కరిముల్ల షా చిష్టి,అహ్మదుల్లా హుసేని ఖాదరి, అన్సర్ ఖాదరి లు ప్రత్యేక ప్రార్థనలు చేసి గంధాన్ని హజరత్ వారి సమాధికి లేపనం చేసినారు అనంతరం పూల వ్యాపారి రియాజ్ ఆధ్వర్యంలో దర్గా ఆవరణంలో భారీ అన్నదానం నిర్వహించారు తమిళనాడు ఫకీర్ల జరబు విన్యాసాలతో విద్యుత్ దీప పూల అలంకరణలతో భక్తుల కు సంతోషాన్ని కలిగించే విధంగా దర్గా వెల్ఫేర్ కమిటీ వారు శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దర్గా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో వున్న హాషిమ్ బాబా దర్గా అత్యంత విశిష్టత కలిగినటువంటిదని భక్తులు కోరిన కోర్కెలు వెంటనే నెరవేరుతాయని భక్తుల నమ్మకం అని గంధమహోత్సవం రోజున గూడూరు నెల్లూరు పరిసర ప్రాంతాల నుండే కాకుండా ప్రక్క రాష్ట్రాలు తెలంగాణ తమిళనాడు నుండి కూడా భక్తులు వస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో దర్గా ప్రధాన ముజావర్ మరియు కమిటీ సభ్యుడు మగ్దూమ్,దర్గా కమిటీ ప్రతినిధులు సభ్యులు షేక్ షానవాజ్, సందాని భాషా, గోల్డెన్ గౌస్, షబ్బీర్, యస్దాని, సయ్యద్ బాషా, నయీమ్, కరిముల్లా, అబ్దుల్లా మరియు భక్తులు పాల్గొన్నారు.

## పవన్, చిరులతో మోదీ మాట్లాడింది ఇదే..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఆయనతోపాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మరికొందరు మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. జూన్ 12న జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి దేశ ప్రధాని మోదీతోపాటు, అమిత్ షా, పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. అలాగే సినీ రంగం నుంచి మెగాస్టార్ చిరంజీవి స్టేట్ గెస్ట్□గా.. సూపర్ స్టార్ రజినీకాంత్, మెగా పవర్ రామ్ చరణ్, మెగా ఫ్యామిలీ మొత్తం పాల్గొన్నారు. పవన్ ప్రమాణ స్వీకారం అనంతరం స్టేజ్ పై ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ప్రధాని మోదీని స్వయంగా అన్నయ్యకు పరిచయం చేశారు పవర్ స్టార్. అనంతరం చిరు, పవన్□తో మాట్లాడిన మోదీ.. మెగా బ్రదర్స్ చేతులు పట్టుకొని అభివాదం చేశారు. ఆ సమయంలో చిరు తమ్ముడిని చూస్తూ ఉప్పొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. మోదీతో మెగా బ్రదర్స్ అనుబంధం చూసి మెగా ఫ్యాన్స్ సంతోషం అంబరాన్నంటింది. అన్నదమ్ముల బంధం ఇదే అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. ప్రమాణ స్వీకారం అనంతరం తమతో మోదీ ఏం మాట్లాడారో చెబుతూ ఎమోషనల్ ట్వీట్ చేశారు మెగాస్టార్ చిరంజీవి. "ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు,తమ్ముడు పవన్ కళ్యాణ్ తోనూ,నాతోనూ ఈ రోజు వేదిక పైన ప్రత్యేకంగా కలిసి మాట్లాడినప్పుడు, 'ఎలక్షన్ ఫలితాల తరువాత అద్భుత విజయం సాధించి మొట్టమొదటి సారి పవన్ కళ్యాణ్ ఇంటికొచ్చినప్పటి వీడియోను ఆయన చూసారనీ, అది తనని భావోద్వేగానికి గురిచేసిందని చెప్పారు. కుటుంబ సభ్యులు, ప్రత్యేకించి మా అన్నదమ్ముల మధ్య వున్న ప్రేమానుబంధాలని పంచుకున్న ఆ దృశ్యాలు, మన సంస్కృతీ సంప్రదాయాల్ని, కుటుంబ విలువల్ని ప్రతిబింబించాయని, ఆ క్షణాలు ప్రతి ఒక్క అన్నదమ్ములకి ఆదర్శంగా నిలుస్తాయి' అనటం నన్ను ఎంతగానో ఆనందపరిచింది.వారి సునిశిత దృష్టికి, నా కృతజ్ఞతలు. తమ్ముడి స్వాగతోత్సవంలాగే ఆయనతో..ఈనాటి మా సంభాషణ కూడా కలకాలం గుర్తు ఉండిపోయే ఓ అపురూప జ్ఞాపకం " అంటూ మోదీతో మాట్లాడిన వీడియో షేర్ చేశారు. ఇక చిరు షేర్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారగా.. మెగా ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అఫీషియల్ : దసరా రేసు నుంచి తప్పుకున్న 'ఓజీ'.. 'దేవర' కొత్త రిలీజ్ డేట్ ఇదే.!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, సైఫ్అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.అయితే ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ మొదట ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అదేరోజు తమిళం నుంచి రజనీ కాంత్ వేటగాడు వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో ఈ సినిమాను రెండు వారాలు ముందుగానే తీసుకోస్తున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలను నిజం చేస్తూ.. దేవర టీం కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను సెప్టెంబర్ 27న విడుదల చేయనున్నట్లు కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త. మరోవైపు అదేరోజున పవన్ కళ్యాణ్ ఓజీ విడుదల అవుతున్నట్లు మేకర్స్ ప్రకటించగా తాజాగా ఈ చిత్రం వాయిదా పడినట్లు తెలుస్తుంది.

# ఖేడ్ ఎమ్మెల్యే కు అదనపు బస్సులు కోసం వినతి పత్రం సమర్పించిన ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 12 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య ఆదేశాల మేరకు నారాయణఖేడ్ నియోజకవర్గం శా-సనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వారికి రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగినది.అనంతరం ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపిన ప్రకారం 10 ఆర్డినరీ బస్సులు 5 ఎక్స్ప్రెస్ బస్సులు రెండు సూపర్ లగ్జరీ బస్సులు నాలుగు డీలక్స్ బస్సులు మన నారాయణఖేడ్ డిపో ఇప్పించగలరని ఎమ్మెల్యే వారికి తెలుపడం జరిగింది. తదుపరి అలాగే 50 మంది కండక్టర్లు 70 మంది డ్రైవర్లను రిక్రూట్మెంట్ ద్వారా ఇప్పించగలరని మన స్థానిక ఎమ్మెల్యేను డి ఎం గారు కోరడం జరిగినది వెంటనే ఎమ్మెల్యే గారు స్పందించి మన ఆర్టీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారికి. అలాగే మేనేజింగ్ డైరెక్టర్. సజ్జనర్ గారికి. లెటర్ పెట్టడం జరిగినది.అనంతరం అతి త్వరలో మినిస్టర్ గారితో మాట్లాడి ఏర్పాటు చేస్తానని మన ఎమ్మెల్యే మార్కెటింగ్ చెల్లించార్జ్ పాండుకు చెప్పడం జరిగినది.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ కి వెయ్యి కోట్ల నిధులు ఇవ్వాలని డిమాండ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం ప్రభుత్వానికి 1000 కోట్ల నిధులు అడుగుతామని చైర్మన్ కల్వ సుజాత అన్నారు. సంగారెడ్డిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైశ్య కార్పొరేషన్ ఇవ్వాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించిన పట్టించుకోలేదని ఆరోపించారు. వైశ్య కార్పొరేషన్ కి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రోశయ్య ముఖ్యమంత్రిగా సంగారెడ్డికి వచ్చినప్పుడు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు అయిందని ఆమె తెలిపారు. వాసవి దేవాలయం వంటి కార్యక్రమాలలో రోశయ్య గారు చేసిన పాత్ర ఎంతగానో ఉందని అలాగే తెలంగాణలో తెలంగాణ కోసం ఆర్యవైశ్యులు చాలా కష్టపడ్డామని ఎంత కష్టపడినా ఆర్యవైశ్య కార్పొరేషన్కు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ సహకారం అందించలేదని పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వానికి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 1000 కోట్ల నిధులు సమకూర్చాలని కల్వ సుజాత డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, తుపాజి అనంత కృష్ణయ్య, తేజవతి, కొంపల్లి విద్యాసాగర్ ఆమెటి మధురి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం రోడ్లన్నీ జలమయం



సంగారెడ్డి జిల్లా వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పట్టణంలో సోమవారం భారీ వర్షం కురిసినది రెండు గంటలకు పైగా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోతిరెడ్డిపల్లి చివరస్త వరకు రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు రోడ్లపై వర్షపు నిలిచిపోవడంతో మున్సిపల్ సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. వర్షపు నీరు నిలవకుండా వర్షాలకు పడే ముందు మున్సిపల్ సిబ్బంది నాళాలను పరీక్ష చేసుకోవాలని ప్రజలు తెలిపారు. సోమవారం వర్షం పడడంతో ఓల్డ్ బస్టాండ్ అంగడి బజార్లో నీరు నిలిచిపోవడంతో కూరగాయల మార్కెట్ అంతా నీటిలో మునిగి పోయినది. మున్సిపల్ సిబ్బంది కూరగాయల మార్కెట్ను మంచిగా చేయాలని కోరారు.

# సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన.



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : నీటి పరీక్ష అవకత కథాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ నీటి పరీక్షలను రద్దుచేసి మళ్ళీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో నాయకులు రజినీకాంత్ విజయ్ కార్తీక్ వికాస్ సాయి కృష్ణ రఘువరన్ పాల్గొన్నారు.

# ఘనంగా వనం మహేందర్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్, జూన్ 12, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనం మహేందర్ జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్శిటీలో భీమ్ ఆర్మీ విద్యార్థి నాయకుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందే భారత్ రైలుపై మరోసారి రాళ్ల దాడి.. అద్దాలు ధ్వంసం..

రాళ్లు అద్దాలపై పడటంతో ఒక్క క్షణంలో పెద్ద శబ్దం వచ్చింది. అక్కడ



కూర్చొన్న ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. అయితే ఎవరికీ ఎలాంటి హాని జరుగకపోవడంతో ఊరట చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న వందే భారత్ రైలు సిబ్బంది ఆ కోచ్ వద్దకు చేరుకున్నారు. రాళ్ల దాడిలో ధ్వంసమైన.వందే భారత్ రైలుపై కొందరు రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈ దాడి ఘటనలో ఒక కోచ్‌లోని కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. దాడి నేపథ్యంలో ఆ కోచ్‌లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన పంజాబ్‌లో చోటు చేసుకుంది. పంజాబ్‌లోని ఫగ్వారాలో అమృతసర్ నుంచి ఢిల్లీ వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై బుధవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు జరగలేదు కానీ.. వందే భారత్ రైలు కిటికీలు ధ్వంసమయ్యాయి. సి-3 కోచ్ కిటికీపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడంతో సీ 3 కోచ్‌లోని రెండు విండో గ్లాస్‌లకు పగుళ్లు ఏర్పడ్డాయి.రాళ్లు అద్దాలపై పడటంతో ఒక్క క్షణంలో పెద్ద శబ్దం వచ్చింది. అక్కడ కూర్చొన్న ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. అయితే ఎవరికీ ఎలాంటి హాని జరుగకపోవడంతో ఊరట చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న వందే భారత్ రైలు సిబ్బంది ఆ కోచ్ వద్దకు చేరుకున్నారు. రాళ్ల దాడిలో ధ్వంసమైన కిటికీ అద్దాలను పరిశీలించారు. కొందరు పిల్లలు రాళ్లు విసిరినట్లు ప్రయాణికులు ఆరోపించారు.అయితే ఈ సంఘటనలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఈ మార్గంలో వందే భారత్ రైలుపై రాళ్ల దాడి జరగడం ఇదే తొలిసారి అని చెప్పారు. కానీ, వందేభారత్ రైళ్లపై రాళ్లు రువ్విన ఘటనలు గతంలో అనేకం జరిగాయి.

# ఆ సినిమా 100 సార్లు చూసుంటాను



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు నటిస్తోన్న లేటేస్ట్ మూవీ హరోం హర.. ఇందులో మాళవిక శర్మ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞానసాగర్ ద్వారకా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 14న గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్.ఈ క్రమంలోనే సుధీర్ బాబు సినిమా కోసం మహేష్ ఓ ఆడియో ఇంట్రాక్షన్ లో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన హరోంహర ప్రీ రిలీజ్ ఈవెంట్లో మహేష్ కు కాల్ చేసిన మాట్లాడిన ఆడియోను ప్లే చేశారు సుధీర్ బాబు. ఆ కాల్ లో పలు ఆసక్తికర విషయాలను అడగ్గా మహేష్ ఆన్సర్ ఇచ్చారు.

# కార్యకర్తల కుటుంబాలను కలిసిన నీలం మధు





పటాన్ చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బాలు గారి శ్రీనివాస్ కూతురు అనారోగ్యంతో మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న నీలం మధు వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. యువసేన సభ్యులు నారబోయిన నర్సింగరావు గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం పై నుండి పడి గాయపడగా పరామర్శించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028